# "చావంటే"

★ శ్రీకవికొండల వెంకటరావు ★

ఒక పార్కులోనికి వెళ్ళినాను. ఆ పార్కులో నుంచి ఒక మేడచూచినాను. ఆమేడలోంచి ఈ పార్కులోని చెట్లకు వచ్చేలా నీరు వడులోంది. నేను పార్కుగేటుతీసుకుని లోపలకువెళ్ళి ఆనీళ్ల త్రొక్కుతూ పడిపోకుండా, పూవుల్ని, మంచు నీళ్ల చుక్కల్ని, ఆనరాగా గొంటూ, ధ్యానం చేస్తూవున్నాను. అంతలో ఒకబ్బాయి కనిపించి "ఈ పార్కులో పాముంది. దాన్ని చంపితేనే గాని అవతలకు వెళ్ళకూడదు" అని పార్కుగేటు మూసివేసినాడు. నేను మాయింటికి వెళ్ళిపోతాని అన్నాను: "అయితేపాముచావు చూచిమరీవెళ్ళు" అన్నాడు ఆ అబ్బాయి.

"చావు?" అంటే అని అడిగాను. అనేసరికి ఆ అబ్బాయి ఒకదుడ్డుకర్ర అమాంతంగా ఆపార్కులోని ఒకచెట్టునుండి విరిచి, తనచేతపట్టి, నానెత్తి వేసి కొట్టబోయాడు,

"ఎంచక్కా! పాపిడీ అదీ తీసికు ముస్తాబై వెళ్ళానేమో నేను పార్కులోకి. ఆ అబ్బాయి ఎప్పుడైతే నా నెత్తిమీద దెబ్బ కొట్టబోయాడో నేను భయపడి కళ్ళు తెరచి వేశాను."

ఇలా చెల్లెలు చిన్నపిల్ల, చెప్పే కలనువింటూ "కల్లో కళ్లు తెరచినావా? కలపోయి కళ్లుతెరచినావా?" అని అడిగాడు అన్న. అన్నకు తిన్నగా సమాధానం చెప్పక చెల్లెలు "ఒరేవ్! పోవడమంటే ఏమిటో చెప్పవు?" అని అడిగింది చెల్లెలు. "కళ్ళు తెరవడమే" అన్నాడు అన్న! "ఆఁ కాదు?" అంది చెల్లెలు. "కాకపోవడ మేమిటి? కళ్లు తెరిస్తేనేగా కల చచ్చిపోయింది!" అన్నాడు అన్న. "నేను కళ్లుతెరిస్తే చచ్చిపోయింది కలఅంటావా? పాముకాదుచస్తే? పార్కులో మొక్కలుకాదు చస్తే? పార్కులో నీళ్లుకాదు చస్తే? ఆ అబ్బాయికాదు చస్తే? ఆఅబ్బాయికొట్టిన దెబ్బకు నేనుకాదు చస్తే? కలకలఅంతా చచ్చిపోయిందంటావా. చావుఅంటే కళ్లుతెరవడమంటావా?" అంది చెల్లెలు ఏమోమో ఇంకా నేర్పునవేటట్టు.

"నేనుఅడిగేదానికి నీవుతిన్నగా సమాధానం చెప్పనప్పుడు నీవుఅడిగేదానికి నేనూ చెప్పను" అన్నాడు అన్న శిక్షించుకునట్టు మొగంపెట్టి. "కల్లో కళ్లు లేవా. కలయీవల కళ్లు తెరిచామురా" అందిపిల్ల. "అనితే కలకలయావత్తూ చచ్చిపోయిందిఅన్నమాటే" అన్నాడు అన్న. "ఒరేవ్ కలచచ్చిపోకుండా కల్లోనే కండ్లు తెరిచి యుంతవలసిందిరా! అన్నయ్యా!" అంది. "అప్పుడు చావు అనే గొడవే ఉండదు" అన్నాడు అన్న. "ఆ ప్రశ్నేరాదంటావా?" అని అడిగింది చెల్లెలు. "వచ్చినా అదీ కలే యివ్వాడు" అన్నాడుఅన్న. "నీ జవాబు బలేగావుంది. కాని కళ్లుతెరచి కలను చూడగలమా? చూడలేము!" అందిచెల్లెలు.... అంటూనే బొమ్మగీసింది రాత్రి కలలో తాను చూచిన పార్కును, పార్కులోని అబ్బాయిని, ఆ అబ్బాయి చేతపట్టిన దుడ్డుకర్రను—కాని చావుదగ్గరకు వచ్చేసరికి తాను కళ్లు మూసుకు బొమ్మగీయాలో కళ్ళుతెరుచుకు బొమ్మగీయాలో ఆ అమ్మాయికి తోచిందికాదు!

—:o:—